బ్రేక్ స్టోరీ

# తానొకటి తలిస్తే...




సంవత్సరం తేడాతో వదిన ఆడబడుచులకు పెళ్ళిళ్ళయినా గర్భం మాత్రం ఆ నెలలోనే ప్రారంభమైంది ఇద్దరికీ. అందునా వదిన కాపురం అదే ఊళ్ళో అయినందు వల్ల ఆమెను కలిసినప్పుడల్లా 'వదినా! నువ్వు అబ్బాయిని కను. నేను అమ్మాయిని కంటాను. మనం వియ్యమందుకుందాం...'' అనేది రంజని.

'ఒకవేళ నాకు అమ్మాయి. నీకు అబ్బాయైతే...'' చిలిపిగా పద్మిని.

'హే ప్రాబ్లెం! పెళ్ళికి కావలసింది ఆడ – మగేగా...' నవ్వుతూ రంజని.

'మీ అన్నగారి చెవిన ఓ మాట పడేసుంచు!' ఆనాటికి మన కుటుంబాల్లో అంతస్తుల తేడాలో, పిల్లలు వేరొకళ్ళను ప్రేమించారనో అడ్డంకులు రాకుండా కాళ్ళకు బంధాలుగా వుంటుంది...'

వదిన ముందు మాపును మెచ్చుకుంటున్నట్టు 'ఏ మాట నిజమే!' అంది రంజని.

పద్మిని ఆడబడుచుకు చెప్పిన సలహా కనీసం తన భర్తతో మాటవరసకైనా అని వుండలేదు.

తొమ్మిది మాసాలు నిండాక తమ మగపిల్లాడినే ప్రసవించింది.

'అటు ఆడబడుచుకు మగపిల్లాడే!

'వదినా! మన ప్రపోజల్ తారుమారయిందే...' బేలగా చూసింది రంజని.

'నెక్స్ట్ టైం బెటర్‌లక్!'

'సర్లే! అప్పుడూ ఇదే తంతయితే...'

అప్పుడే గిరీష్, శివ కలసి అటొచ్చారు.

తమ భార్యలు ఒకరి భుజంపై ఒకరు చెయ్యేసి నవ్వుకుంటుండడం చూసి 'అదేదో మాకూ చెప్తే శ్రుతి కలుపుతాంగా...' అన్నారు యుగళంగా.

'ఆ ఏముంటుంది మా మధ్య? వియ్యం కలుపుకొందామనుకున్నాం. పుట్టింది మగపిల్లలేనాయే. ఈసారైనా చూద్దామనీ...' భర్తకు చెప్పింది పద్మిని.


'నథింగ్ డూయింగ్! మేనరికాల్లో శారీరక అవలోపాలు, పెరగని మేథస్సు దుష్టాంతాలు చాలా వున్నాయి. ఒకవేళ నెక్స్ట్ ఇష్యూలో అటు ఆడ, ఇటు మగ అయినా సంబంధాలు వేరేచోట్ల చూసుకోవలసిందే!' అన్నయ్య నిర్మొహమాటంగా చెప్తుంటే ముఖం మాడ్చుకుంది రంజని.

అది గమనించాడు గిరీష్.

'మాడమ్మా! లోకం రివాజులో చెప్తున్నానేకానీ ప్రత్యేకించి నీపై నాకేం కోపం లేదు. మన పిల్లలు భార్యాభర్తలై ఏదో ఒకదానికి వివాదపడి 'నీయమ్మ!' 'నీయక్క!' లిట్లు ప్రయోగిస్తుంటే మనకెలా వుంటుంది? అలాగని బయటి సంబంధాలు చేసుకున్నంత మాత్రాన ఆ దూషణలు సబబని కాదు. ఎనీవే, నా వరకు ఈ మేనరికాలు అచ్చివచ్చేవికావు. ఏమంటావ్ బావా?'

'నీతోనే ఏకీభవిస్తాను బావా! నేను చేస్తున్నది ఫ్యామిలీ ప్లానింగ్‌లో ఉద్యోగం కాబట్టి ఈ రకం మేరేజెస్‌లో డిస్‌అడ్వాంటేజెస్ చాలా తెలుస్తుంటాయి! ఈసారికి పుట్టేదెవరైనా ఇద్దరితో సరిపెట్టుకొని మీ చెల్లాయికి ఇక పిల్లల్లేకుండా ఆపరేషన్ చేయిస్తాను...'

## అందాల సుందరి




ఆడదాని శరీరపు వంపు సొంపులు చూపడం ఒక కళగా మారింది. ప్రతీ దేశంలో బ్యూటీ పోటీలు నిర్వహించడం, అందమైన యువతుల శరీరపు సొంపులు చూపడం ఆహా! ఓహో! అంటూ ఆనందించడం, చివరకు 'మిస్ బ్యూటీవరల్డ్' అనో మరేదోలంటూ పొగడడం పరిపాటి అయింది.

రష్యాలో జరిగిన మాస్కో బ్యూటీ కంటెస్టు (అందాల సుందరి పోటీ)లో "ఒకసానా ఫాండెరా" అందాల సుందరిగా ఎన్నికవడం, ఆ తరువాత రష్యన్ సినీ దర్శకుడు అలెగ్జాండర్ ఇవనోవ్ 'ది షిప్' చిత్రంలో నటింపజేయడం జరిగిపోయింది. అందాల సుందరి ఒకసానా ఆ చిత్రంలోని ఒక భంగిమలో ఇలా దర్శనం ఇచ్చింది!

మగవాళ్ళు తమ దోవకు రాకుండా వాళ్ళ ధోరణిలో మాట్లాడ్తుంటే చేసే దేంలేనట్టు కళ్ళప్పగించి చూస్తుండిపోయారు వదిన – ఆడబడుచు.

* * *

కాలం చిత్రమైంది.

అనుకున్నవి జరగవు కొన్నిమార్లు.

ఎక్కువగా అనుకోనివే జరుగుతుంటాయి.

పద్మిని, రంజని ఈమారు పెళ్ళికి అర్హత కలిగిన బిడ్డలనే కన్నారు.

ఈమారు భర్తల ఉద్దేశ్యాలు విన్నారు కాబట్టి తమ పిల్లలను ఒకటి చేయాలని మనసులో వున్నా సాహసించి భర్తలతో చెప్పలేకపోయారు.

చూస్తుండగానే ఇద్దరి పిల్లలు పెరిగి యుక్త వయస్కులయ్యారు.

వాళ్ళు పరస్పరం ఆకర్షితులై 'మనం పెళ్ళేందుకు చేసుకోకూడదు?' అని కూడబలుక్కొని ముందు తల్లులను కదిపారు.

'అయ్యో! మీకారాత లేదు వాయనా! మీ నాన్నగారు ఛస్తే అంగీకరించరు...' అని చెప్పింది పద్మిని.

'వెళ్ళి మీ నాన్నగారినే అడగవే! ఆడదాన్ని నా నిర్ణయంతో ఏం జరుగుతుంది? నిజంగా మీ మేనమామ కొడుకునే చేసుకోవాలనుకుంటే మీ నాన్నను ఒప్పించు" భర్త తన మాట వినదని తప్పక్కో చూసింది రంజని.

సరే!

దీని అంతేదో తేల్చుకోవాల్సిందేనని మోహన్ – లత తండ్రులను కలసి చెప్పకున్నారు తమ ఆశయం. 'నా మాట విను మోహన్! ఆ లతను తప్పించి నువ్వింకే పిల్లను పెళ్ళాడ్తానన్నా నాకేం అభ్యంతరం లేదు...'

సరిగ్గా ఇదే మాట చెప్పాడు శివ కూడా తన కూతురుతో.

'మా పెళ్ళికి మీరెందుకు ఒప్పకోరు? మీలో మనస్పర్థలు ఏమైనా వున్నాయా అంటే అదేం లేదు. రాకపోకలు, విందులు, వినోదాలు రెండు కుటుంబాల్లో బాగానే వున్నాయే...' మోహన్ తండ్రిని నిలదీశాడు. 'మేనరికం చేసుకొంటే ఆ కుటుంబానికి మంచి సంతానం కలగదు. అధవా సంతానం అంగలోపం లేకున్నా ఆట్టే బుద్ధి వికసింపు వుండదు.' కూతురి బాధ చూడలేక అసలు నిజం చెప్పకొచ్చాడు శివ. 'మీదంతా అపోహ నాన్నా! ఒకటీ అరా అలాంటి సంఘటనలు లోకంలో వున్నంత మాత్రాన అందరి విషయంలోనూ అంతేనని ప్రేమించుకున్న జంటను, అందునా వరసైన వాళ్ళను విడదీయడం మహాపాపం నాన్నా!!' తండ్రికే ఎదురుతిరిగాడు మోహన్.

'ఏం చేస్తాం?' బావ – మరదులు తలలు పట్టుకుంటుంటే–

వదిన – ఆడబడుచులు భర్తలకు హితవు చెప్పారు. నయాన, భయాన బెదిరించి తమ దారిలోకి తెచ్చుకోవడానికి మోహన్ – లత పసివాళ్ళు కాదు.

ఈ కానీ, వాళ్ళ ఇష్టప్రకారమే!

తాము భీష్మించుకు చేసేదీ ఏమీలేదని కూడబలుక్కొని ఇద్దరూ చివరికి వియ్యంకులు కావడానికే నిర్ణయించుకున్నారు గిరీష్ – శివ.

మోహన్ – లత ఆనందంగా పెళ్ళి పీటలపై కూర్చున్నారు. పెలువురి సమక్షంలో పెళ్ళయిందనిపించుకున్నారు.

* * * * *

లత ఏడాది తిరిగేలోపునే మగపిల్లాడిని ప్రసవించింది.

'నీ కొడుక్కు పెళ్ళికి ముందే హెచ్చరిస్తే వినిపించుకున్నాడా? ఇప్పుడు చూడు! నీ మనవడు ఎలా పీలగా పాలిపోయి పుట్టాడో... ఏ కోశానా హుషారు కనిపించడంలేదు వాడిలో. నువ్వూ నీ కొడుకునే వెనుకేసుకొచ్చావుగా! అనుభవించండంతా...' తన వాదమే నిజమైనట్టు భార్యపై కోపాన్నంతా ప్రదర్శించాడు గిరీష్.

'నేను ముందునుంచీ చెప్తూనే వున్నానా, ఈ పెళ్ళొద్దమ్మా అనీ... నెలలు నిండుతున్నా నీ కొడుకులో ఈ మందకొడి తనం తగ్గడంలేదు.

పోలియో కుర్రాడిలో బక్కచిక్కిన కాళ్ళతో మనవడిని చూడలేకపోయాడు శివ.

'ఓరి దేవుడా! మాకెంత అన్యాయం చేశావ్? పెద్దల అభిప్రాయాలు తప్పని మాకు చక్కని బిడ్డనివ్వాల్సింది పోయి మమ్మల్నే దోషులుగా వాళ్ళ ముందు నిలబెట్టావా!?' లత కన్నీళ్ళకు అంతులేదు.

'మీరెన్ని చెప్పండి నాన్నా! నేన్నమ్మను. మీ మనవడికి శరీరంలో ఏ విటమిన్ల లోపమో వుంటుంది. గ్రహదోషమైనా మంత్రతంత్రాలకు తీసుకెళ్తాను. ఎంత ఖర్చైనా సరే పెద్ద పెద్ద డాక్టర్లను సంప్రదిస్తాను...' మోహన్ పంతం ఇది.

'ఇదేమిటి వదినా! మనం అనుకున్నది నెరవేరిందని ఆనందిస్తుంటే దేవుడే చూడలేకపోయాడేమో!?' వదిన – ఆడబడుచులు ఒకర్నొకరు పట్టుకొని వాపోయారు.

కొన్ని మేనరికాల్లో ఇలా ఎందుకు జరుగుతుందో ఏ శాస్త్రజ్ఞుడికీ అంతుపట్టని విషయం!

మనిషి చేయి దాటినప్పుడు మూర్ఖంగా అనుకున్నదే జరిగినప్పుడు 'ఇది భగవంతుని నిర్ణయం!' అన్న మెట్ట వేదాంతాన్ని ఆశ్రయించకతప్పదు.

ఇంతకూ ఈ మెట్ట వేదాంతాన్ని నమ్మేవారెవరు – ఈ రెండు కుటుంబాల్లో!?

ఎవరు నమ్మినా నమ్మకున్నా సత్యం ఇదే!

ఇలా ఎన్ని కుటుంబాలు లోకంలో అలమటిస్తున్నాయో...!